

# అద్దెకివ్వబడును

భీమరాజు వెంకటరమణ




మార్నింగ్ వాక్‌కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన ఆదినారాయణ, వస్తూనే ''ఏమే రాజ్యం! ఇలారా! నీకో శుభవార్త! ఇంతకాలానికి నీ ఇబ్బందులన్నీ తొలగిపోయే రోజు వచ్చేసింది! ఆ అపార్టుమెంటులో ఇరుకుగా ఉందంటున్నావు. తులసి మొక్క పెంచటానికి కూడా తావులేదని బాధపడుతున్నావు. ముగ్గులు వేసుకోవడానికి గతి లేదంటున్నావు. ఇలా చాలా విషయాల్లో నసపెడుతున్నావు.



ఇవాళ నీకొక ఇండిపెండెంట్ ఇల్లు చూశాను. కాస్త ఊరుబయటగా ఒక చోట ముచ్చటగా మూడేళ్లు ఉన్నాయి. అందులో మధ్య ఇల్లు గేటుకి అద్దెకివ్వబడును అని బోర్డు పెట్టారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటో తెలుసా! ఆ ఇంటికి అటుపక్క ఇంటికి సాహిత్య సదన్ అని ఇటుపక్క ఇంటికి సంగీత సదన్ అని రాసి ఉన్నాయి. ఆ ఇళ్లల్లో వాళ్లు సాహిత్యంలోను సంగీతంలోనూ ప్రవేశం ఉన్న వాళ్లయి ఉంటారు. అంటే అటు రవీంద్రభారతి ఇటు త్యాగరాయ గానసభ మధ్యలో మనం అన్నమాట'' అన్నాడు సంతోషపడిపోతూ.

''అప్పుడే సంబరపడిపోకండి! ఆ ఇంటి యజమానితో మాట్లాడాలి! ఆయన మనకివ్వడానికి ఒప్పుకోవాలి. ఆయన చెప్పే అద్దెకు మనం తూగగలిగి ఉండాలి. ఇంత ఉంది!'' అన్నది చేతులూపుతూ.

''అందుకే ఆ బోర్డుపై రాసి ఉన్న నెంబరుకు అక్కడి నుంచే నా సెల్ నుంచి ఫోన్ చేసి ఆ ఇంటి యజమానితో మాట్లాడా? మన వివరాలు అడిగాడు. చెప్పా. మనిద్దరం కాసేపట్లో అక్కడకి వచ్చి ఇల్లు చూసి మాట్లాడతాం అని కూడా చెప్పేశా! అద్దె కాస్త ఎక్కువైనా సరే వదిలే పనే లేదు. నేను త్వరగా స్నానం చేసి పూజ కానిచ్చేస్తా. ఈలోగా నువ్వూ తయారవ్వు. ఇద్దరం కలిసి వెళ్లి అన్ని విషయాలు మాట్లాడి ఆ పక్కవాళ్లను కూడా పరిచయం చేసుకొని వద్దాం'' అన్నాడు లోపలకి వెళ్లబోతూ.

''ఆ.. అవునండి ఆలస్యం చేస్తే వేరెవరైనా తన్నుకుపోవచ్చు'' అని ఆమె అంటుండగానే తలుపు కొట్టిన చప్పుడు.

రాజ్యలక్ష్మి వెళ్లి తలుపు తీయగా ఒక వ్యక్తి ''నమస్కారమండీ! నా పేరు విక్రమార్క! ఇందాక ఇల్లు అద్దెకు కావాలని ఫోన్ చేసిన ఆదినారాయణ గారు....?'' అంటూ చిరునవ్వుతో ఇంట్లోకి తొంగి చూశాడు.

ఆదినారాయణ అందుకొని ''నేనేనండి ఫోన్ చేసింది. నేను ఫోన్ చేసి ఇల్లు చేరానో లేదో మీరూ

వచ్చేశారు? మా అడ్రసు అడిగితే ఎందుకో అనుకున్నా. అయినా మీరు వెతుక్కుంటూ ఇక్కడికి రావడమేమిటి? కాసేపట్లో నేను మా ఆవిడ వద్దామనుకుంటున్నాము. నా కాలకృత్యాలు, అనుష్ఠానం అయ్యేసరికి ఒక గంట పడుతుంది. ఈలోగా మీరు ఆ ఇంటి దగ్గరకి తాళం తీసుకొని వస్తే సరి!'' అన్నాడు.

''ఫర్వాలేదండి! నేను ఇక్కడే కూర్చుంటా! ఇంటి తాళం నా దగ్గరే ఉంది. ముగ్గురం కలిసి వెళదాం'' అన్నాడతను. దంపతులు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

''మా ఇష్టమేమిటండీ! మేము వంద రూపాయలు అంటాము ఇల్లు ఇస్తారా?'' అడిగాడు ఆదినారాయణ నవ్వుతూ.

''ఓ.. అలాగే కానివ్వండి'' అన్నాడతను తనూ చిరునవ్వు చిందిస్తూ.

''చూడండీ! మీరు మాట్లాడుతున్నదేమిటో మాకు అర్థం కావడం లేదు'' అన్నది రాజ్యలక్ష్మి.

''ఇందులో అర్థం కాకపోవడానికేముంది? ఇల్లు చూసుకోండి! చేరండి. ఇవ్వగలిగినంత ఇవ్వండి. ఉండకూడని చోట ఉంటే కలిసిరాదు. మాకు కాస్త వాస్తు పట్టింపు ఉందిలెండి!'' అన్నది.

''మీరు చెప్పినవన్నీ ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నాయండి'' వినయంగా చెప్పాడతను.

''ఈశాన్యం పడక నైరుతీ నడక లేవు కదా?'' అడిగిందామె.

''తల్లీ ప్రఖ్యాత వాస్తు విద్వాన్ వామనరావుగారి పర్యవేక్షణలో కట్టబడిందమ్మా ఆ ఇల్లు. దయచేసి మీరు బయలుదేరి రండి! ముందు ఇల్లు చూడండి'' అన్నాడతను కాస్త ఆవేదన కనపరుస్తూ.



## అంత డిమాండ్ వుందా?

ఓ వైపు శ్రియకి సినిమాలు తగ్గిపోతున్నా తన పారితోషికాన్ని మాత్రం తగ్గించకపోగా- పెంచుతోందని సినీజనాలు గుసగుసలాడుకుంటున్నారు. ఈమధ్య ఓ నిర్మాత ఆమెని సంప్రదిస్తే 75 లక్షలిస్తేగానీ సినిమా చేయను అని నిర్మొహమాటంగా చెప్పేసిందిట. 'డాన్ శీను'లో నటించినందుకు ఆమె 65 లక్షలు తీసుకుందిట. ఆ సినిమా చెప్పుకోదగిన హిట్టు కాకపోయినా కూడా ఇలా రేటు పెంచేయడం సమంజసమేనా అని నిర్మాతలు విస్తుపోతున్నారట.

ఒకరు ఆశ్చర్యంగా చూసుకున్నారు. అతని వాలకం అర్థం కాని ఆదినారాయణ అయోమయంగా బాత్ రూమ్ వైపు నడిచాడు. రాజ్యలక్ష్మి కాఫీ ఇవ్వగా తాగి పేపర్ చూస్తూ ఓపికగా కూర్చున్నాడు విక్రమార్క.

తయారై వచ్చిన ఆదినారాయణ ''ఆ! ఇప్పుడే చెప్పండి! అసలు అద్దె ఏమాత్రం చెబుతున్నారు?'' అడిగాడు.

''దాందేముందండి! మీ ఇష్టం! ఎంతో కొంత ఇవ్వండి'' అన్నాడతను.

భార్యాభర్తలిద్దరూ తెల్లబోయి మళ్లీ ఒకరి అంతే'' అన్నాడతను.

రాజ్యలక్ష్మికి లోపల ఏదో అనుమానం కలిగింది. 'కొంపదీసి ఆ ఇంట్లో ఏ వాస్తు దోషాలూ లేవు కదా? దెయ్యాల కొంప కాదుకదా' అనుకొని, అతనితో ''చూడండి! ఆ ఇంటికి పొయ్యి, నుయ్యి, గొయ్యి ఉండాల్సిన చోట ఉన్నాయా?'' అడిగింది సౌమ్యంగా.

''అంటే ఏమిటి?'' అడిగాడతను.

''పొయ్యి అంటే వంటిల్లు. నుయ్యి అంటే బోర్ వెల్. గొయ్యి అంటే సెప్టిక్ టాంక్ అన్నమాట అని

''మరి అద్దె ఇంత అని ఎందుకు అడగటం లేదు?'' అడిగింది రాజ్యలక్ష్మి.

''ఊరి చివర ఇల్లు కదా తల్లీ! ఎక్కువ అద్దె చెబితే చేరుతారో లేదో అని'' అన్నాడు కాస్త నీళ్లు నములుతూ.

''మరి మీ సొంతింట్లో మీరుండక అద్దెకెందుకిస్తున్నారు?'' మళ్లీ అడిగింది.

''నేను రైల్వే ఉద్యోగినమ్మా! నాకు క్వార్టర్ ఇచ్చారు. మరో అయిదు సంవత్సరాలు అక్కడే ఉండాలి.. ఇక్కడ నుండే డ్యూటీకి వెళ్లడం కూడా

కష్టం. అందుకని!'' అన్నాడు విక్రమార్క.

''సరేలేవే? నీ యక్షప్రశ్నలు ఇక ఆపు! వెళ్లి ముందు ఇల్లు చూద్దాం పద!'' అని బయటకు నడిచాడు ఆదినారాయణ.

ముగ్గురూ ఆ ఇంటికి చేరారు. విశాలమైన ఇల్లు. ముందు బోలెడంత ఖాళీ స్థలం. ''రాజ్యం! ఇక్కడ ఒక్క తులసి మొక్కేమిటి ఓ మోస్తరు ఉద్యానవనమే ఏర్పాటు చేయవచ్చు. ఇక ముగ్గులంటావా నీ ఓపిక! ఏమంటావ్?'' అడిగాడు ఆదినారాయణ.

''అవునండీ! నాకూ ఇల్లు బాగా నచ్చింది'' అన్నది.

విక్రమార్క అందుకొని ''మీకు మరో విషయం చెప్పాలి. ఇంటి మేడపైనా వెనుకగా ఒక చిన్న గది ఉంది. అందులో ఒక డాన్స్ మాస్టారు సాయంత్రం పూట కాసేపు పిల్లలకు క్లాసులు చెబుతాడు. గేటు తాళం చెవి మరొకటి ఆయన దగ్గర ఉంటుంది. ఇకపై మీ దగ్గర కూడా ఒక తాళం చెవి ఉంటుంది'' అన్నాడు.

''ఓహో! సంగీతం సాహిత్యంతోపాటు నృత్యం కూడా ఉన్నదన్నమాట ఇక్కడ. ఇంకేం మహా గొప్ప కాలక్షేపం'' అన్నాడు హుషారుగా. ఆ దంపతుల ముఖంలో ఆనందం చూసి ఊపిరి పీల్చుకున్నాడు విక్రమార్క.

ఇల్లు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే చేరుతామని చెప్పారు. విక్రమార్క వారికి ఇంటి తాళాలు ఇచ్చి సంతోషంగా వెళ్లిపోయాడు. ప్రక్కింటి వాళ్లని పరిచయం చేసుకున్నారు. ఆ ఇంట్లో చేరుతున్నందుకు వారు కనపరిచిన సంతోషం ఆ దంపతులని మరీ ఆకట్టుకుంది. వెంటనే వ్యాను మాట్లాడుకొని చేరిపోవాలి అనుకొని బయలుదేరిన దంపతులకి అద్దె విషయంలో ఆ యజమాని అంత ఉదాశీనంగా ఎందుకున్నాడా అనే అనుమానం మాత్రం వీడిపోలేదు.

సాయంత్రానికి ఇంట్లో చేరి ముఖ్యమైన సామాను వరకూ సర్దుకుని వరండాలో విశ్రాంతి తీసుకుంటున్నారు ఆదినారాయణ దంపతులు. కాసేపటికి పక్కింటి సాహితీ నిలయం నుండి వచ్చాడు దండపాణి. ''నమస్కారమండీ! అంతా సర్దుకున్నారా? మీరు మా పక్కన చేరడం నిజంగా మా అదృష్టం. మీరు రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులని చెప్పారు. నా అభిరుచికి తగ్గట్లు దొరికారు. ఏదో కాస్త సాహితీ చర్చ జరుపుకోవచ్చని నా ఆశ'' అన్నాడు.

''అంతకన్నా కావల్సిందేముందండీ! ఈ క్షణమే మొదలు పెట్టినా నాకేమీ అభ్యంతరం లేదు. చెప్పండి. మీ రచనల గురించి'' అని ''రాజ్యం నాకు దండపాణిగారికి కాఫీలు పట్రా!'' అన్నాడు ఆదినారాయణ.

దండపాణి మహదానందంతో తమ వెంట తెచ్చిన పుస్తకం తెరిచాడు. ''నేను మీకు మొదట వినిపించబోయే వ్యాసం రావణ కుంభకర్ణ యుద్ధం'' అన్నాడు దర్పంగా.

''రావణ కుంభకర్ణ యుద్ధమా?'' అని ఆశ్చర్యపోయి తమాయించుకుని ''అయ్యా దండపాణి గారు! మీకు తెలుసో లేదో రావణుడికి కుంభకర్ణుడికీ యుద్ధం జరగలేదు. రావణుడికి విభీషణుడికి సంవాదం జరిగింది. మంచి చెబితే అతను వినలేదు. అందుకని విభీషణుడు వెళ్లిపోయాడు'' అన్నాడు.

''అదే సార్ అక్కడే ఉంది! మీకందరికీ తెలిసింది అంతవరకే. కానీ నా పరిశోధనలో నేను కొన్ని ఆసక్తికరమైన విషయాలు కనిపెట్టా. అసలు కుంభకర్ణుడికి అంత నిద్ర ఎందుకు వస్తుందో తెలుసా? అతనికి నిరంతరం మత్తుమందు అంటే మన భాషలో ఎనస్తీషియా అన్నమాట అది ఇచ్చేవాడు రావణుడు. నిద్రలేచినప్పుడల్లా ఇచ్చేవాడు. అలా అతన్ని నిద్రపుచ్చి అతనికి సంబంధించినవన్నీ అనుభవించేవాడు. ఆ విషయం సేవకుల ద్వారా కుంభకర్ణుడికి తెలిసి ఒక రోజు మత్తుమందు తాగకుండా జాగ్రత్త పడటమే కాకుండా రావణుడితో యుద్ధానికి తలపడ్డాడు. అదీ విషయం'' అన్నాడు మేధావిలా పోజు కొడుతూ.

ఆదినారాయణకు కడుపులో తిప్పుతున్నట్లు, గుండెల్లో కాస్త మండుతున్నట్లు అనిపించింది. నోట మాట రాలేదు. తెలుగు మస్టారు కావడమే అందుకు కారణం. మంచినీళ్లు కావాలాన్నట్లు సైగ చేశాడు. అది గమనించిన అతని భార్య గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి తాగించి ''ఏమిటండీ? ఏమైందీ? అలా అయిపోయారు?'' అడిగింది.



# గడసరి దీక్ష!

**వేదం సినిమా ద్వారా టాలీవుడ్‌కి పరిచయమైన ముంబయ్ భామ దీక్షా సేథ్‌కి ఆ తర్వాత చెప్పుకోదగిన అవకాశాలు రాలేదు. అందుకనే కాబోలు ఏదో రకంగా వార్తల్లోకి వచ్చి ఆఫర్లను చేజిక్కించుకోవాలని తాపత్రయపడుతోంది. అందుకనే కాబోలు ఇటీవల 'బికినీ వేసుకుని కనిపిస్తే తప్పేంటి?' అంటూ ఓ వ్యాఖ్య వదిలేసింది. అంటే అమ్మడు బికినీ ధరించడానికి పెద్ద అభ్యంతరాలు పెట్టనట్టే కదా! అంతే కాదు, గ్లామరస్ హీరోయిన్‌గా అందాలను ఆరేయడానికి కూడా రెడీయే అని చెప్పకనే చెబుతోంది. మరి దీక్షకి ఆఫర్లు రావడమే తరువాయి.**

''ఏమీ లేదని'' ఆమెకు చెప్పి లేని ఓపిక తెచ్చుకుని ''మీరు గతంలో ఏ పని చేసేవారు?'' అడిగాడు.

''చాలా పనులే చేశాను సార్! మొదట నలుగురు మాస్టార్లని పోగేసి ఒక స్కూలు పెట్టా! కొన్ని కారణాల వల్ల అది మూసెయ్యాల్సి వచ్చింది. తరువాత మోటార్ సైకిల్ మెకానిక్ షెడ్ పెట్టా. అదీ కలిసి రాలేదు. తరువాత చిట్టీలు నడిపా. ఉపయోగం లేదు. ఈలోగా ఊర్లో నాకున్న స్థలానికి మంచి రేటు వస్తేను అమ్మేసి ఇక్కడ ఇల్లు కట్టుకొని స్థిర పడ్డా. ప్రస్తుతం ఏ పనీ చెయ్యాల్సిన అవసరం లేదు. ఇదిగో ఇలా పరిశోధనలు చేసి కథలు, వ్యాసాలు రాస్తుంటా!'' అని పాఠంలా వప్పచెప్పాడు దండపాణి.

ఆదినారాయణ నిస్సహాయంగా శూన్యంలోకి చూస్తుంటే గమనించిన రాజ్యలక్ష్మి ''ఇంకా కొన్ని సామాన్లు సర్దాలి కదండీ. లోపలికి రండి'' అని భర్తను పిలుస్తూ ''తరువాత పెట్టుకోకూడదూ ఈ చర్చ?'' అన్నది.

దానికి దండపాణి ''ఓ అలాగేనమ్మా! పక్కనేగా ఉండేది. రోజూ పొద్దున్న సాయంత్రం వస్తుంటాగా!'' అంటూ లేచి వెళ్లిపోయాడు.

''రాజ్యం! నీ సమయస్ఫూర్తికి మెచ్చుకోవాలి సుమా! ప్రస్తుతానికి బ్రతికిపోయా! మళ్లీ వస్తానంటున్నాడు ఎలా? వీడి సాహిత్యం సంతకెళ్లా! రాముడు లేడనే వాళ్లు, క్రిష్ణుడు లేడనే వాళ్లు ఒక పక్క, ఇప్పుడు పరిశోధన పేరుతో పురాణాలని ఇష్టం వచ్చినట్లు మార్చేవాళ్లు తయారయ్యారు. ఎవరెవరికో యుద్ధాలు పెట్టడం, ఎవరెవరికో అక్రమ సంబంధాలు అంటగట్టడం, మంచివాళ్లని దుష్టులుగా చిత్రీకరించడం, దుర్మార్గులను అమాయకులుగా వర్ణించడం కూడా చేస్తారు. జనాల దృష్టిని ఆకర్షించడానికి ఏమైనా చేస్తారు. నా లాంటి వాడికి ఇది నిజంగా నరకయాతనే'' అంటుండగా అటు ప్రక్కింట్లోంచీ వస్తున్న శబ్దాలు విని ''రాజ్యం! ప్రక్కింట్లో గ్యాస సిలిండర్ ఈడుస్తున్న శబ్దం. గ్యాస ఆటో వచ్చి ఉంటుంది. మనం అక్కడ బుక్ చేసిన సిలిండర్ ఇక్కడ ఇవ్వమని అడుగుదాం పద!'' అని భార్యతో సహా ప్రక్కింటికి వెళ్లాడు.

అక్కడ గ్యాస ఆటో ఏదీ లేదు. ఆ ఇంటి యజమాని ఘటికాచలం కూర్చుని వయొలిన్ వాయిస్తూ కనపడ్డాడు.

''మీరు వయొలిన్ వాయిస్తున్నారా? నేను గ్యాస సిలిండర్ ఈడుస్తున్నారనుకున్నానండి!'' అన్నాడు తొందరపడి.

ఆయన కోపం నసాళానికంటింది. ''ఏమిటి నా వయొలిన్ వాద్యం మీకు సిలిండర్లు, డ్రమ్ములు ఈడుస్తున్నట్లు వినబడుతున్నదా? అసలు సంగీత జ్ఞానం ఉన్నదా మీకు?'' అని కసురుకున్నాడు.

''లేదులెండి! పొరపాటుగా అర్థం చేసుకున్నాం. వస్తాం'' అన్నాడు ఆదినారాయణ. వెంటనే ఇంట్లోకి వచ్చేశారు ఆ దంపతులు.


''అదేమిటండీ! సంగీత జ్ఞానం లేదని ఆ పెద్ద మనిషి అంటుంటే అవునని చెప్పి వచ్చేశారు? సంగీతం నేర్చుకుని చక్కగా కీర్తనలు పాడే మీరేనా అట్లా అన్నది?'' అడిగింది రాజ్యలక్ష్మి.

''అతగాడి సాహిత్యం ఎలా ఉందో ఇతగాడి సంగీతం అలానే ఉంది. ఆయన నోట్లో నోరు పెట్టే కంటే నోరు మూసుకోవడం మంచిది. ముందు తలుపులేసేయ్'' అని లోపలికి నడిచాడు.

పక్కింటి వాళ్లిద్దరూ ఇచ్చిన బాక్సింగ్ కిక్కుకి గ్రౌండులో పడిపోయినట్లు పడక్కుర్చీలో వాలాడు ఆదినారాయణ. ఇంకా పూర్తిగా సేద తీరలేదు.

మేడపై నుండే దనదనమని శబ్దాలు వస్తున్నాయి. ''బహుశా డాన్స్ మాస్టారు వచ్చి క్లాసులు మొదలు పెట్టి ఉంటారు, కాస్త పైకెళ్లి పిల్లల డాన్స్ చూస్తేనయినా మనశ్శాంతి కలుగు

**తెలుగులో 'ఝుమ్మంది నాదం' సినిమాతో పరిచయమైన గ్లామర్ గాళ్ తాప్సీ స్వతహాగా పంజాబి అమ్మాయి. తెలుగులో అడుగుపెడుతూనే అందర్నీ ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మకి ఇప్పుడు ఇక్కడ కంటే తమిళ సినీ రంగంలోనే ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. ఇంత చలాకీగా గ్లామరస్‌గా కనిపించడంలో రహస్యం ఏంటి మేడమ్? అంటే- 'పెద్ద సీక్రెట్ ఏం లేదు' అని నవ్వేస్తుంది. 'మరి మీకిష్టమైన ఫుడ్డేంటి?' అన్నామనుకోండి- 'నాకు పంజాబి ఫుడ్డంటే భలే ఇష్టం' అని ఠక్కున చెబుతుంది. ఎంతయినా పుట్టిన నేల మీద ప్రేమే వేరు కదా!**



తుందేమో'' అనుకొని పైకి వెళ్లాడు. ఆదినారాయణను చూడగానే సాదరంగా ఆహ్వానించాడు మాస్టారు. కుర్చీ చూపించి కూర్చోమన్నాడు.

''పిల్లలూ ఈసారి ఈ పాటకు నేను చెప్పినట్లు డాన్స్ చెయ్యండి'' అన్నాడు. ఆదినారాయణ వాళ్ల చెయ్యబోయే డాన్సు చూడాలని ఉత్సాహంగా చూస్తున్నాడు. డాన్స్ మాస్టారు క్యాసెట్ ప్లేయర్ ఆన్ చేశాడు.

'లేలేలే నా రాజా! లే లే నా రాజా' అనే పాటా వస్తున్నది. పిల్లలు రెచ్చిపోయి డాన్స్ చేస్తున్నారు. మాస్టారు వాళ్లకు ఇంకా హుషారు కలుగజేసేందుకు చప్పట్లు కొడుతూ 'చూశారా నా ప్రతిభ' అన్నట్లు ఆదినారాయణవైపు చూశాడు.

''ఆపండీ'' అని కేక వేశాడు ఆదినారాయణ.

''ఏమిటయ్యా ఇది! పసిపిల్లల చేత ఇలాంటి పాటలు, డాన్సులా? పాపం ఈ పాటలకు అర్థమైనా వాళ్లకు తెలుసా?'' అడిగాడు.

''అర్థాలూ తాత్పర్యాలు ఎవరికి కావాలండీ! ఇలాంటి పాటలు వాటికి తగ్గ డ్రెస్సులు వేసి టీవీలో 'గంతులేద్దాం రా' అనే డాన్సు కాంపిటీషన్‌లో ఆడించాలి. ఫస్టు ప్రైజు కొట్టాలి. అంతే! వీళ్ల తల్లిదండ్రులది నాది అదే ధ్యేయం'' అన్నాడు.

ఆదినారాయణ కళ్లు మూసుకుని 'భగవాన్' అని మాత్రం అనుకొని లేచి కిందకొచ్చేశాడు.

అతి బలవంతంగా ఆ రోజు తెల్లవారింది.

ఉదయం ఆదినారాయణ కాఫీ తాగుతూ కూర్చుని ఉండగా దండపాణి వచ్చి వాలిపోయడు.

చేతిలో ఏవో కాగితాలు. ''శుభోదయం ఆదినారాయణగారు! ఇవాళ మీ చెవులకు కమ్మని విందు భోజనం తీసుకొచ్చా!'' అన్నాడు కాగితాల మడత విప్పుతూ.

ఆదినారాయణ గుండెల్లో దడ మొదలైంది. ఇంటి వెనుక పెరడులో కూర్చుని కాఫీ తాగినా బావుండేది. ఈ సాహిత్య సామ్రాట్ ఇవాళ ఏ ఉపద్రవం తేబోతున్నాడో అనుకొని బజారుకెళ్లాల్సిన విషయం గుర్తొచ్చింది.


''కాస్త నేను బజారుకెళ్లి కూరగాయలు తేవాలి. తరువాత కూర్చుందాం'' అన్నాడు పేలవంగా నవ్వుతూ.

''ఎంతసేపండీ! ఐదు నిముషాలు! వినేసి వెళ్లండి'' అన్నాడతను.

'ఇతని ఉత్సాహం, ఉత్తేజం చూస్తుంటే నాకు నాలుగు తగిలించి అయినా సరే తన రచనలు వినిపించేటట్లున్నాడు' అనుకున్నాడు ఆదినారాయణ.

''సరే! త్వరగా చెప్పండి'' అన్నాడు విధి లేక.

''మీలాంటి సాహితీ ప్రియులు ముందు నా కథ చదవటం నాకెంతో ఆనందంగా ఉంది'' అని చదవటానికి సన్నద్ధుడైనాడు. ఆదినారాయణ ధైర్యాన్నంతా కూడగట్టుకుని వినడానికి సిద్ధపడ్డాడు.




కథ పేరు ''రామార్జున యుద్ధం'' అన్నాడు దండపాణి.

ఆ కథ పేరు వినంగానే ఆదినారాయణ ముఖంలో వింత మార్పులు. ఎడమ చెయ్యి తిమ్మిరెక్కి మెలితిరిగిపోతున్నట్లుగా అనిపించింది. ఒక వేళ పక్షవాతం వస్తున్నదేమో అనుకున్నాడు. వెంటనే లేచి కాళ్లు చేతులు విదిలించి అటూ ఇటూ తిరగటం మొదలుపెట్టాడు. మధ్యమధ్యలో దండపాణి వైపు ఉరిమి చూస్తున్నాడు. ఆ చూపుల్లో అర్థాన్ని గ్రహించిన దండపాణి ''నేను సాయంత్రం వస్తానండీ!'' అని చిన్నగా వెళ్లిపోయాడు.

ఇక ఇవ్వాల్టికి బజారుకి వెళ్లే పరిస్థితిలో కూడా లేడు ఆదినారాయణ. ''రేపు తెచ్చుకోవచ్చులెండి కూరలు! ముందు మీరు విశ్రాంతి తీసుకోండి'' అన్నది భార్య.

''అసలు రేపటిదాకా నేను పిచ్చిపట్టకుండా ఉంటానా? ఇతగాడి సాహిత్యం అతగాడి సంగీతం వీటికి తీసిపోని విధంగా పైన పిచ్చి డాన్సులు. రాజ్యం! నాకిప్పుడర్థమైందే! నువ్వన్నట్లు దెయ్యాలు భూతాలు ఇంట్లో లేవు. అవి ఈ ఇంటికి అటు ఇటు పైన ఉన్నాయి. అద్దె మీ ఇష్టం అన్న ఓనరు మాటలలోని ఆంతర్యం నాకిప్పుడు బోధపడింది'' అన్నాడు.

అంతలోనే పక్కింట్లోంచి పెద్దపెద్ద శోకాలు వినపడ్డాయి. ''రాజ్యం వింటున్నావా? పక్కింట్లో ఏదో జరిగింది. ఏడుపులు వినబడుతున్నాయి? వెళ్లి చూద్దాం పద!'' అంటూ లేచాడు.

''ఆగండి! ఆ పెద్దమనిషితో నిన్ననే అంత తగాదా అయింది. మళ్లీ ఎందుకు వెళ్లడం?'' అంది ఆందోళనగా.

''సాటి మనిషి కష్టాల్లో ఉంటే ఇలాంటివన్నీ లెక్కేసుకుంటామా! పద వెళదాం'' అని ఆ ఇంటి గేటు తీసుకొని లోపలికెళ్లాడు. అక్కడ ఆ ఇంటి యజమాని మొక్కలకు నీళ్లు పెడుతూ తాపీగా కనిపించాడు. ఆదినారాయణకు ఆశ్చర్యం వేసింది.

''ఏమిటి? ఏమి జరిగింది మీ ఇంట్లో ఏడుపులు పెడబొబ్బలు? మీకు వినపడలేదా?'' అడిగాడు.

ఘటికాచలం పళ్లు పటపట కొరికాడు. ''ఏమిటి మీ ఉద్దేశ్యం నిన్న నా వయొలిన్ వాదనని అవమానించి వెళ్లారు. ఇప్పుడు మా వాడు కాబోయే సంగీత దర్శకుడు అద్భుతంగా కొత్త బాణీలు కడుతుంటే అది మీకు గావుకేకలుగా వినబడిందా? చక్కటి గొంతుతో పాడుతుంటే విని ఆనందించలేరా?'' అడిగాడు ముఖం గంభీరంగా పెట్టి.

''చక్కటి గొంతా? కొత్త బాణీలా?'' అన్నాడు నోరెళ్లబెట్టి.

''కాక? దాన్ని తోడిరాగంతో పాప్ మిక్స్ చేయటం అంటారు. అసలు పాప్, ర్యాప్, రాక్ అంటే మీకు తెలుసా? వాటిల్లో గనుక మన అన్నమాచార్య, త్యాగరాజ కీర్తనలను పాడితే జనం చిందులెయ్యరూ?'' అన్నాడు ఘటికాచలం ముఖం వీరావేశంగా పెట్టి. ఆ తోడిరాగం ఆదినారాయణకి ప్రాణాలు తోడేసే రాగంలా అనిపించింది. పాప్ మిక్సింగ్ వింటుంటే తనని మిక్సీలో పడేసి తిప్పినట్లనిపించింది. ఇక ఆయన చెప్పిన బాణీల్లో కీర్తనలు వింటే? ఆదినారాయణకు తల తిరిగిపోతుంది. పదిమంది దుండగులు వచ్చి మీద బడి చితకబాదుతున్నట్లుగా ఉంది. కుప్పకూలిపోయే పరిస్థితిలో ఉన్నాడు. అది గమనించిన అతని భార్య అతన్ని చెయ్యి పట్టుకొని ఇంటికి తీసుకుపోయింది.

ఒక గంట తరువాతగానీ తేరుకోలేకపోయాడు.

''రాజ్యం! నా మనసు కకావికలమైపోయింది. ఈ మూడు రకాల ఆటుపోట్లకు తట్టుకొని మనం ఇక్కడ ఎలా రోజులు గడపాలో అర్థం కావడం లేదు'' అన్నాడు దిగులుగా ముఖం పెట్టి.

''ఏమండీ! మనం ఖాళీ చేసిన అపార్ట్‌మెంట్ ఇంకా ఎవరికీ ఇచ్చి ఉండరు. వెంటనే వెళ్లి మాట్లాడి రండి. వస్తూ వ్యాను కూడా తీసుకురండి. ఈలోగా సామాను సర్దేస్తాను'' అన్నది రాజ్యలక్ష్మి.

ఆదినారాయణ ముఖంలో కఠిన కారాగారం నుంచి విడుదలైన ఖైదీ ముఖంలో కనపడే ఆనందం. హుటాహుటిన బయటకు బయలుదేరి వెళ్లాడు.

మరుసటిరోజు విక్రమార్క వచ్చి గేటుకి ఎప్పటిలాగే 'అద్దెకివ్వబడును' బోర్డును తగిలించి వెళ్లాడు.

☆